ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.05.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత అమెరికా దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం విస్తృత సహకారానికి వీలు కల్పిస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ జై శంకర్ అన్నారు.

2. పశ్చిమ బెంగాల్ లోని ఫల్టా అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల ఆరో రౌండ్ ఓట్ల లెక్కింపు ముగిసేసరికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఆధిక్యంలో ఉన్నారు.

3. ఎబోలా వైరస్ కారణంగా 200 మందికి పైగా మరణించిన కాంగో రిపబ్లిక్ దేశానికి ప్రయాణించరాదని మన దేశం సూచిక జారీ చేసింది.

4. ఐపీఎల్ క్రికెట్ లో ఈరోజు ముంబై ఇండియన్స్,రాజస్థాన్ రాయల్స్ తోనూ, కోల్ కతా నైట్ రైడర్స్ ఢిల్లీ క్యాపిటల్స్ తోనూ తోనూ తలపడతాయి. ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ఈ రోజు ప్రారంభమవుతుంది.

------------------------------

**EAM RUBIO- OPENING REMARKS**

భారత అమెరికా దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం విస్తృత సహకారానికి వీలు కల్పిస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ జై శంకర్ అన్నారు. న్యూఢిల్లీలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో జరిగిన సమావేశంలో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలు ప్రపంచంతో పాటు ఇతర ప్రాంతాలపై కూడా ప్రభావం చూపుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో అనేక అంశాలలో భారత్-అమెరికాలకు ఒకే రకమైన ప్రయోజనాలు ఉన్నాయని ఆయన అన్నారు.

సంక్లిష్టమైన ప్రస్తుత పరిస్థితుల మధ్య ఈ చర్చలు జరగడం పట్ల ఆసక్తిగా ఉన్నానని, ఈ సమావేశంలో ఫలవంతమైన చర్చలు జరుగుతాయనే నమ్మకం ఉందని డాక్టర్ జైశంకర్ అన్నారు.

**Byte S Jaishankar**

డాక్టర్ జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో ద్వైపాక్షిక సమావేశం జరుపుతున్నారు. క్వాడ్ (Quad) విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు రూబియో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం నిన్న భారతదేశానికి చేరుకున్నారు. ఆయన నిన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి రక్షణ, వ్యూహాత్మక సాంకేతికతలు, వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన భద్రత, కనెక్టివిటీ, విద్య  ప్రజల మధ్య సంబంధాలతో కూడిన విస్తృత శ్రేణి రంగాలలో ద్వైపాక్షిక సహకారంలో సాధిస్తున్న నిరంతర పురోగతిని వివరించారు. ప్రపంచ సంక్షేమం కోసం భారతదేశం, అమెరికాలు కలిసికట్టుగా పనిచేయడం కొనసాగిస్తాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పశ్చిమ ఆసియాలోని పరిస్థితులతో సహా వివిధ ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై అమెరికా దృక్పథాన్ని సెక్రటరీ రూబియో పంచుకున్నారు. అమెరికాకు భారతదేశం ఒక అత్యంత కీలకమైన భాగస్వామి అని ఆయన పేర్కొన్నారు. మే 26న క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వోంగ్, జపాన్ విదేశాంగ మంత్రి తోషిమిట్సు మోటెగి అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోలు పాల్గొంటారు.

**NSD**

---------------------------------

**REV WB-COUNTING**

పశ్చిమ బెంగాల్ లోని (Falta) అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల 8వ రౌండ్ ఓట్ల లెక్కింపు ముగిసేసరికి భారతీయ జనతా పార్టీ (BJP) అభ్యర్థి దేబాంగ్షు పాండా భారీ ఆధిక్యాన్ని సాధించారు. డైమండ్ హార్బర్ ఉమెన్స్ యూనివర్సిటీలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ

కొనసాగుతోంది. చివరిగా అందిన నివేదికల ప్రకారం, బీజేపీ అభ్యర్థి దేబాంగ్షు పాండా **31,065** ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) అభ్యర్థి శంభు నాథ్ కుర్మీ రెండో స్థానంలో, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కు చెందిన అబ్దుర్ రజాక్ ముల్లా మూడో స్థానంలో, ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి జహంగీర్ ఖాన్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నారు. ఫాల్తా నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 14 టేబుళ్లపై 21 రౌండ్ల పాటు ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్నారు.

**NSD**

---------------------------------

**MORN. G-RAM-G DRAFT RULES**

విస్తృత ప్రజా సంప్రదింపుల కోసం 'విబి-గ్రామ్ జి' (VB-G RAM G) చట్టం, 2025 కింద ప్రభుత్వం ముసాయిదా నిబంధనలను (డ్రాఫ్ట్ రూల్స్) ప్రచురించింది. దీనిపై ఏ వ్యక్తి అయినా, భాగస్వామ్య పక్షాలు (స్టేక్‌హోల్డర్స్), సంస్థలు లేదా విద్యాసంస్థలు తమ అభ్యంతరాలను లేదా సూచనలను వచ్చే నెల 21వ తేదీ లోపు పరిశీలన కోసం సమర్పించవచ్చని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ 'వికసిత్ భారత్-గ్రామ్ జి' (Viksit Bharat-G RAM G) చట్టం.. 20 సంవత్సరాల నాటి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA), 2005 స్థానంలో వస్తోంది. కొత్త చట్టం ప్రకారం, ఒక ఆర్థిక సంవత్సరంలో చట్టబద్ధమైన ఉపాధి హామీని 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం దీని ముఖ్య లక్ష్యం. మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం, ఈ ముసాయిదా నిబంధనలు చట్టంలోని సెక్షన్ 33 ఇతర సంబంధిత నిబంధనలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. ఈ కొత్త చట్టం వేతనాల చెల్లింపు సకాలంలో, పారదర్శకంగా జవాబుదారీతనంతో జరిగేలా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే నిర్దేశిత సమయంలోగా పని కల్పించని పక్షంలో నిరుద్యోగ భృతి (అన్‌ఎంప్లాయ్‌మెంట్ అలవెన్స్) అందించే నిబంధనను కూడా ఈ చట్టం కలిగి ఉంది.

**NSD**

---------------------------------

**EBOLA-GOVT**

డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ ది కాంగో, ఉగాండా దక్షిణ సూడాన్‌లలో ఎబోలా వ్యాప్తి తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు భారత పౌరులెవరూ ఆయా దేశాలకు అత్యవసరం కాని ప్రయాణాలు చేయవద్దని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ప్రస్తుతం ఆయా దేశాల్లో నివసిస్తున్న లేదా అక్కడికి ప్రయాణించే భారత పౌరులు స్థానిక అధికారులు జారీ చేసిన ప్రజారోగ్య మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, అలాగే ముందస్తుగా అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా ఆదేశించింది. భారతదేశంలో ఇప్పటివరకు ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అంతకుముందు, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ ది కాంగో ఉగాండాలలో ఎబోలా వ్యాధి వ్యాప్తి చెందినట్లు నివేదికలు రావడంతో, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఎబోలా వ్యాప్తిని అంతర్జాతీయ ఆందోళన కలిగించే ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా (పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్ ప్రకటించింది. ఎబోలా వ్యాధి అనేది ఎబోలా వైరస్‌కు చెందిన 'బుండిబుగ్యో' వైరస్ స్ట్రెయిన్ సంక్రమణ వల్ల వచ్చే ఒక రకమైన వైరల్ హెమరేజిక్ జ్వరం. ఇది అత్యధిక మరణాల రేటు కలిగిన ఒక తీవ్రమైన వ్యాధి. ప్రస్తుతం, బుండిబుగ్యో వైరస్ స్ట్రెయిన్ వల్ల వచ్చే ఎబోలా వ్యాధిని నివారించడానికి లేదా చికిత్స చేయడానికి ఎలాంటి వ్యాక్సిన్‌లు కానీ లేదా నిర్దిష్ట చికిత్సలు కానీ ఆమోదించబడలేదు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ ది కాంగోలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎబోలా వ్యాప్తి కారణంగా మరణించిన వారి సంఖ్య 204కు చేరినట్లు అక్కడి అధికారులు తెలిపారు. ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ నివేదికల ప్రకారం, ఇప్పటివరకు నమోదైన మొత్తం 867 అనుమానిత కేసులలో 204 మరణాలు సంభవించాయి.

**NSD**

---------------------------------

**PAK BLAST- EARLY**

పాకిస్తాన్‌లోని బలోచిస్తాన్ ప్రాంతంలో ఈరోజు రైల్వే ట్రాక్ లక్ష్యంగా జరిగిన ఒక శక్తివంతమైన పేలుడులో కనీసం 30 మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. బలోచిస్తాన్ రాజధాని

నగరం క్వెట్టాలోని చమన్ ఫాటక్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఒక రైలు పాక్షికంగా దెబ్బతినగా, ఆ ప్రాంతంలో పార్క్ చేసి ఉన్న 10 వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి.  ఘోర ఘటన అనంతరం క్వెట్టా అంతటా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర పరిస్థితిని (ఎమర్జెన్సీ) ప్రకటించారు. పరిస్థితిని సమీక్షించడానికి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడానికి వైద్యులు, వైద్య సిబ్బందిని అత్యవసరంగా రప్పించారు. పేలుడు సంభవించిన నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యగా పెషావర్ వైపు వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను క్వెట్టా రైల్వే స్టేషన్‌లోనే నిలిపివేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

**NSD**

---------------------------------

**IMD WEATHER**

భారత వాతావరణ శాఖ (IMD) ఈరోజు ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు ఉత్తరప్రదేశ్    విదర్భలోని కొన్ని ప్రాంతాలలో తీవ్రమైన వడగాల్పులు (హీట్ వేవ్) వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, తెలంగాణ, పశ్చిమ మధ్యప్రదేశ్    పశ్చిమ ఉత్తరప్రదేశ్ వంటి ప్రాంతాలలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉండే అవకాశం ఉంది. తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, గంగానది పరివాహక పశ్చిమ బెంగాల్ ఒడిశా రాష్ట్రాల్లో పగటిపూట వేడి   ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉంటుందని భావిస్తున్నారు.

**NSD**

---------------------------------

**CRICKET-IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో ఈరోజు రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. మొదటి మ్యాచ్‌లో ముంబైలోని వాంఖడే స్టేడియంలో మధ్యాహ్నం 3:30 గంటలకు ముంబై ఇండియన్స్‌తో రాజస్థాన్

రాయల్స్ తలపడనుంది. ఇక రెండవ మ్యాచ్‌లో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ ఈ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభం కానుంది. ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ 125వ సంచిక ఈరోజు పారిస్‌లో ప్రారంభమవుతుంది. నోవాక్ జొకోవిచ్ రికార్డు స్థాయిలో తన 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్ కోసం పోటీ ప్రారంభించనున్నారు. ప్రపంచ నంబర్ 1 యాన్నిక్ సినెర్ అలెగ్జాండర్ జ్వెరెవ్ కూడా పురుషుల సింగిల్స్ మ్యాచ్ లు ఆడతారు. మహిళల విభాగంలో కోకో గాఫ్ క్రితంసారి ఛాంపియన్ కాగా, ప్రపంచ నంబర్ 1 ఆర్యనా సబలెంక పోటీలో ఉన్నారు.

**NSD**

----------------------------------

**SANJIO** **DP-I**
**24-05-2026**

**REV EAM RUBIO- OPENING REMARKS**

External Affairs Minister Dr S Jaishankar today said that India and the United States share a comprehensive global strategic partnership marked by deep and broad-based cooperation. Dr Jaishankar made these remarks during his meeting with US Secretary of State Marco Rubio in New Delhi. The External Affairs Minister said that the relationship between India and the US impacts and influences not only the two countries, but also other regions and the wider world. He said both nations have converging interests on many issues and across several parts of the world. Dr Jaishankar added that these are complicated times, but expressed confidence that the two sides will have open and productive discussions.

***Byte S Jaishankar***

US Secretary of State Marco Rubio arrived in India yesterday on a four-day visit to participate in the Quad Foreign Ministers' Meeting, which will be held on the 26th of this month.

External Affairs Minister Dr S Jaishankar, Australian Foreign Minister

Penny Wong, Japan's Foreign Minister Toshimitsu Motegi and US Secretary of State Marco Rubio will participate in the meeting. The leaders are expected to exchange views on advancing Quad cooperation across priority areas and review progress on ongoing initiatives in the Indo-Pacific region and other issues of mutual concern**.**

**<><>SUPARNA/AMAN/1202**

**SANJIO** **DP-II**
**24.5.2026**

**PAK BLAST- EARLY**

At least 30 people were killed and several injured after powerful explosion ripped through a railway line in Pakistan's Balochistan province today. The explosion occurred near Chaman Phatak railway station in capital city Quetta. A train suffered partial damage in the blast, while 10 vehicles parked in the area were also damaged.

Following the incident, an emergency was declared in government hospitals across Quetta, with doctors and medical staff summoned to handle the situation. Railway authorities said the Peshawar-bound Jaffar Express was stopped at Quetta Railway Station after the blast as a precautionary measure. Babar Yousafzai, the spokesperson to the home minister, said that all relevant institutions have been placed on high alert following an explosion in the city.

**<><><> PAYAL/NET/1210**

**SANJIO:HC** **DP-I**
**24.05.2026**

**WB-COUNTING - 1200/1205**

Bharatiya Janata Party candidate Debangshu Panda has secured a massive lead **in 8th round** of counting for the Falta Assembly by-election. Counting is underway at Diamond Harbour Women's University.

Debangshu Panda of BJP was leading by **31,065** votes when reports last came in. Shambhu Nath Kurmi of Communist Party of India (Marxist) was running in second position, Abdur Razzak Mollah of Indian National Congress in third, and Jahangir Khan of All India Trinamool Congress was in fourth position.

The counting is being conducted across 14 tables and will span a total of 21 rounds for the Falta constituency. **<><>**

**ECI/ CB/ 1148**

**SANJIO DP-I 24-05-2026**

**EBOLA-GOVT**

The Government has advised all Indian citizens to avoid non-essential travel to the Democratic Republic of the Congo, Uganda, and South Sudan until further notice, in view of the evolving Ebola Outbreak situation. It also directed Indian citizens currently residing in or travelling to these countries to strictly follow public health guidance issued by local authorities and maintain heightened precautions. Ministry of Health and Family Welfare informed that India has not reported any case of Ebola Disease.

Earlier, the World Health Organization (WHO) had declared Ebola Outbreak a Public Health Emergency of International Concern following the reported outbreaks of Ebola Disease in the Democratic Republic of the Congo (DRC) and Uganda.

Ebola Disease is a viral haemorrhagic fever caused by infection with the Bundibugyo virus strain of Ebola Virus. It is a serious disease with a high mortality rate. At present, no vaccines or specific treatments have been approved to prevent or treat Ebola Disease caused by the Bundibugyo virus strain.

**<<<>>> PRIYA/1014**

**MORN. G-RAM-G DRAFT RULES**: The government has published Draft Rules under the VB-G RAM G Act, 2025, for wider public consultation. The Rural Development Ministry said that any person, stakeholder, organisation or institution may submit objections or suggestions on the draft Rules for consideration by the 21st of next month. ***The Viksit Bharat-G RAM G Act replaces the 20-year-old Mahatma Gandhi National Rural Employment Guarantee Act (MGNREGA), 2005. The new Act aims to enhance the statutory employment guarantee from 100 days to***

***125 days in a financial year. According to the Ministry, the draft Rules have been framed in accordance with section 33 and other relevant provisions of the Act. The new Act places strong emphasis on timely, transparent, and accountable wage payments. The Act also provides for an unemployment allowance if work is not provided within the stipulated time. The VB-G RAM G Act, 2025 was notified on the 11th of this month for commencement across all the States and Union Territories with effect from 1st July, this year.***

**US SHOOTING**: A major security scare has unfolded near the White House after multiple gunshots were heard close to the presidential complex in Washington, prompting an immediate lockdown response from law enforcement agencies. The US Secret Service shot down a person, reportedly the suspect, near the scene while a bystander was also struck during the chaos.

**CRICKET-IPL**: In IPL Cricket, riding on an unbeaten 101 runs by skipper Shreyas Iyer, Punjab Kings defeated Lucknow Super Giants by 7 wickets at Ekana Cricket Stadium in Lucknow last night. There are two fixtures today. In the first match, Mumbai Indians will take on Rajasthan Royals at Wankhede Stadium in Mumbai at 3.30 in the afternoon. In the second match, Kolkata Knight Riders will clash with Delhi Capitals at Eden Gardens, Kolkata. The match is scheduled to begin at 07.30 this evening.